పొయ్యిలో ల్లి లేవలేదు. లేస్తేనే కదా నిప్పు రాజుకునేది. ని ్పు రాజుకుంటేనే కదా అన్నం ఉడికేది. అన్నం ఉడికితేనే కదా ఆకలి తీరేది. ఆ ఇంట్లో పొయ్యి ో పిల్లి లేవనూ లేదు. నిప్పు రాజుకోనూ లే ు. అన్నం ఉడకనూ లేదు. ఒంట్లో ఆకలి ీరనూ లేదు. కళ్ళల్లో నీటి తడి ఆరనూ లేదు.

గోపెమ్మ ఆక కి విలవిల్లాడుతోంది. కన్నయ్య ఆ ఇంటి వంక తొం ి చూచి నాలుగు ోజులైంది.

''ఐనా కన్నయ్య రాకపోతే తనకేం? కన్నయ్య కోసం కళ్ళు కాయలు కాచేలా ఎ రుచూడాల్సిన గతేం పట్టింది తనకు? కన్నయ్య చల్లముం లపైకి, వెన్నకుండలపై దాడిచేయకపోతే తనకేం నష్టం?'' అని ఎంత ఊరడిద్దామన్నా తన మనసు ఊరుకోవడం లేదు.

# మోహనరాగం

నువ్వున్నంతకాలం ను లేనంటాడు. నేను టే నువ్వే లేవంటాడు. దొంగకన్న .

ఇంతలో ఎక్కణ్ణుంచి మోహనరాగం, మురళీగానం వినిపిస్తోంది. నెమలి పింఛం కనిపిస్తోంది. సం వేళలోని ఎర్రనికాంతులు ల్లని మేఘాల్ని చీల్చుకుని వస్తున్నట్లుగా నల్లనయ్య శరీరం, కట్టుకు న్న పీతాంబరం కళ్ళకు కడుతోంది. కౌ ళ్లలో ముంచెత్తుతోంది. కంలే కన్నయ్యతో తానూ కదలు ంది. నాట్యమాడుతోంది. ఘల్లు ఘల్లున గజ్జెలు మోగుత న్నాయి. ఏవేవో కనిపిస్తున్నాయి, ఏవేవో వినిపిస్తున్నాయి, వేవో స్పర్శల పులకరింత , ఏవేవో రుచుల పలకరి లు, ఏవేవో సుగంధాల స్వైర విహారం. ఇంతలో జర ల్సిందేదో జరిగిపోతోంది.

కనిపించే దృశ్యాలు, నిపించే నాదాలు, ఊరించే రుచులు, కో ల కోరల్ని చాపే స్పర్శలు, వింత వింత సనలు వేర్వేరై వేరు వేరై ఆడి ఆడి అలసి ఒ ్తై పోతున్నాయి. తెలుసుకునే తెలివిగా ి త్రమే మిగిలిపోతున్నాయి. ఉన్నానన్న ఉని గానే నిలిచిపోతున్నాయి. అంతా ఆనంద ే, సచ్చిదానందమే.

ఇంతలో జరగకూ ి దేదో జరిగిపోతోంది. ఏవేవో ఉచ్చులు భ్రమ , భ్రాంతుల్లా గోపెమ్మన

కుంటున్నాయి. చుట్టుకుంటున్నాయి. ఆ అల్లికల్లో, చిక్కుముళ్ళల్లో గోపెమ్మ చిక్కుతోంది. సాగరం నుండి చేపపిల్ల ఒడ్డు చేరుతోంది. విలవిల్లాడుతోంది.

నిజం తెలిసిన గోపెమ్మ తెలివిగా నవ్వుకొంది. తెలివే తానై నవ్వుకుంది. కిష్టప్పే, అదృశ్యం కన్నయ్యే.

ఔను నిజంగా కిష్టయ్య దొంగ కిష్టయ్యే, మాయలోడే. అహం విడిస్తే కానీ అహరహం చెంతనుండడు. ఆనందాల కౌగిళ్ళలో ఆడనివ్వడు. నేను నాదన్నంతకాలం కన్నయ్య చిక్కడు. అంతా నువ్వే, నువ్వే నేను, అన్నప్పుడే అనుకున్నప్పుడే ఆనందమై, జ్ఞానానందమై, స్వరూపానందమై, ఆత్మానందమై

## అడల్ట్స్ ఓన్లీ కథ


## A

## శ్రీదత్తప్రసాద్ పరమాత్ము

సాక్షాత్కరిస్తాడు కన్నయ్య. గోపెమ్మ కళ్ళు మెరిసాయి. కళ్ళముందు సత్యం నిలిచింది. సర్వం మెరిసింది. గోపెమ్మ ఆకలి తీరింది. శోకం తొలగింది.

★ ★ ★

గోపెమ్మ కళ్ళతోపాటు, ఇప్పటిదాకా 'కృష్ణలీలలు' పుస్తకాన్ని చదువుతున్న పద్మ కళ్ళూ మెరిసాయి. చిక్కని రహస్యమేదో చిక్కినట్లనిపించింది పద్మకు. చిక్కుముడి విప్పినట్లనిపించింది. చివాలున లేచింది. గడియారం వంక చూసింది. టైము సాయంత్రం ఆరవుతోంది.



## నేహా...ఆహా!

**ఈమధ్య జరిగిన మిస్-యూనివర్స్ పోటీల్లో పాల్గొని ఫైనల్‌లో ఛాన్స్ మిస్సయినా బాలీవుడ్‌లో సీటు రిజర్వ్ చేసేసుకుంది మిస్ ఇండియా నేహా దుఫియా. ఈమె తన అందంతో హిందీ సినీరంగం దృష్టిని ఆకర్షిస్తోంది. కాల్షీట్ల కోసం నిర్మాతలు ఈమె చుట్టూ తిరుగుతున్నారు. ఐశ్వర్యారాయ్, సుస్మితాసేన్ తరహాలో ఈమె కూడా ఓ వెలుగు వెలుగుతుందేమో చూద్దాం.**



ఇంకోగంటలో మోహన్ ఆఫీ ు నుంచి వస్తాడు. 'ఔను ః జంగా ఈ కన్నప్ప దొంగకిష్టయ్యే, ాయలోడే, అహం విడిస్తే ానీ అహరహం చెంత ఉండడు' ్న పుస్తకంలోని మాటలు పద్మ చెవుల్లో మారుమోగసాగాయి. 'నేను నాదన్నంతకాలం కన్నయ్య చిక్కడు. అంతా నువ్వే, నుప ్నేను అన్నప్పుడే, అనుకున్న ప్పుడే ఆనందమై మిగుల్తాడు అన్న మాటలు గుండె గో ల్లి తడుముతున్నాయి. ఔను మొ ాహన్ని కట్టేయాలి, మజ్జిగ ముంతల పక్కన పట్టేయాలి వెన్న కుండల చెంత ఛట్టే యాలి. దొంగ కన్నయ్య మొ హన్ ఆకలి తీర్చి తానూ తృప్తి పడాలి. తటాలున లేచిన పద్మ వంటింట్లోకి గబగబా నడి చింది.

పద్మ మోహన్ని పలకరిం ి పదిరోజులైంది. మోహన్ పద్మను అక్కున చే ్చుకుని ఇరవై పూట లైంది. పట్టె మంచంపై దుప్ప ్లు నలిగి పది రాత్రుల య్యాయి. తాను కూరలో ఉ ్పగమూత వేస్తున్న ప్పుడు వెనకనుంచి కౌగిలించు కుని, చేతుల్ని చాపి మోహన్ గోల చేసి పదిపగళ్ళ య్యాయి. దాహం తీరని దేహం గోల చేస్తోంది. ఆకలి తీరని అంత రంగం అల్లరి పెడుతోంది. ఇ ంతకూ జరిగిందేమో వడ్లగింజలో బియ్యపుగింజం ే. గింజులా టల్లో తొలగిందేమో పదిరో ాల, ఇరవై పూటల, అహ కాదు కాదు ప ది యుగాల, పది వందల జన్మల పరిష్వంగ సౌఖ్యం.

పదిరోజుల క్రితం మోహ ్ అనుకో కుండా, యధాలాపంగా పద్మ పుట్టింటిపై ఓ జోకు విసిరాడు. ఓ చమత్కా రబాణం వది లాడు. రివ్వున ఆ బాణం ప ద్మ గుండెల్లో గుచ్చు కుంది. గాయమైంది. గాయప ి న మనసు లయత ప్పింది. బిగుసుకుంది. ''నిన ్ నొప్పించటం తన లక్ష్యం కాదనీ, తానన్నదాని అ ్ధం నీవనుకున్నది కాదనీ'' మోహన్ ఎంతగా బ ్రతిమిలాడినా, బామాలినా దెబ్బ తిన్న పద్మ అహం కుదుట పడలేదు. అర్థించినా ప్రార్థించి ా లొంగని పద్మ అహం ముందు ప్రాధేయ పడి భంగ పడ్డ మోహన్ అహమూ బిగు సుకుంది. విషం కక్కే అహంకారాల కోరల్లో ఆ నంద తరంగాలు ఆవిరైపోయాయి. కొత్త జంట కట్టుకున్న పరువాల పందిళ్ళు నేలకూలా యి. తెరుచు కున్న రస సామ్రాజ్యపు వాకి ళ్ళు మూసు కుపోయాయి. కళ్ళల్లో చిప్పి ల్లిన రస సమ్రాజ్ఞి రాసిక్యం చిన్నబో యింది.

అహంకారం పద్మలోని ఆ ర్తిని ఐదారు రోజులు అణచగలిగిం ది కానీ ఆపై నిలువరించలేకపోయింద ి. క్రమంగా ఒంట్లో ఆకలి ఎదు రు తిరగ సాగింది. అడ్డం తిరగసాగింది మనసు అహంపై రణభేరి మ్రోగించిం ది. క్రమంగా 'ఆ' అవసరం అహ ంకారాన్ని జయించసాగింది. బెట్టును, అ ంకాన్నీ ఓడించి అవసరమే గెలుపుబాటలో నిలువసాగింది. ఆ స్థితిలో గోపెమ్మ కథ నేను నేనని నీల్గే పద్మ అహంకా రపు వ్యధను అణగదొక్కసాగింది. గోపెమ్మ కథ ద్వార సత్యం తెలుసుకున్న పద్మ మనసును అహం పైకి ఎగద సింది. అహాన్ని అణగదొక్కి పట్టెమంచానికి పనికల్పిం చాలని నిశ్చయించుకుంది.

వంటింట్లో పొయ్యి వెలిగించింది పద్మ. మోహన్‌కు ఇష్టమైన వంటకాల్ని వలపుల మసాలా దినుసుల్తో పరువాల తిరగమో తల్తో వండింది. మురిపెంగా డైనింగ్ టైబుల్‌పై ఉంచింది. తలస్నానం చేసి ఒంటికి సుగంధ ద్రవ్యాల్ని పులుము కుంది. మోహన్ని మొహంలో ముంచెత్తమని కేశాల్ని పురిగొల్పి భుజాలపై పరిచింది. తలుపునకు లోపలి బోల్టు పెట్టకుండా దగ్గరకేసి సోయగాల్ని పందిరి మంచంపై ఆరేసి మాయలేని మదిని ఊహల ఊయల్లో కప్పగించి కళ్ళు మూసుకుని నిద్ర నటి స్తోంది.

ఇంతలో మోహనరాగం మురళీ గానం. మోహన్ తలుపు తీసుకుని లోపలి కొచ్చాడు. బూట్లు విప్పాడు. పాంటు షర్టు విప్పి హాంగరుకు తగిలించాడు. లుంగీ కట్టాడు. టవల్ తీసుకున్నాడు. బాత్రూంలోకి వెళ్ళాడు. లోపల బోల్టు వేసుకున్న చప్పుడు. ఆగలేని పద్మ ఆత్రంగా బయటకు వచ్చింది. మోహన్ తాను ఉ చిన లుంగీనే కట్టుకున్నాడు. తాను బయట పెట్టిన టవల్నే తీసుకుని బాత్రూంలోకి వెళ్లాడు. తృప్తిగా వెచ్చగా నిట్టూర్చింది పద్మ. గబగబా మళ్ళీ బెడ్రూంలో దూరి కళ్ళు మూసుకుని పడుకుంది. మూతపడని మనోనేత్రాలతో మోహన్‌కై ఎదురుచూ స్తోంది.

మోహన్ స్నానం చేసి బాత్రూం బయటకు వచ్చాడు. డైనింగ్ టేబుల్ ద ఫాను వేసుకున్నాడు. అన్నం తినసా గాడు. కూర వడ్డించుకున్నాడు. పప్పు కలుపుకున్నాడు. రసం జుర్రుకు న్నాడు. పెరుగు కలుపుకున్నాడు.

అన్నం తినటం పూర్తయిం(
తనువుబెడ్‌రూంలో ఉన్నా, ాహన్
చుట్టూ తిరిగే పద్మ అంతరంగం బెడ్రూం
బైట మోహన్ కదలికల్ని పూస చ్చి
నట్టు పద్మకు చెప్పే ప్రత్యక్ష వ్యా ్యతగా
మారింది. మోహన్ అన్నం తిన ుం
పూర్తయిందన్న మనసు చెప్పిన ుురిపాల
సమాచారాన్ని తెలుసుకుని, మో హన్
రాకను ఏ క్షణాన్నైనా ఊహిస్తూ మరింత
ముడుచుకుంది. డైనింగ్ టేబు( ప్పే
రుచుల్ని ఆస్వాదించిన మోహన్ ఇంక
పందిరి మంచంపై పరిచిన రుచు ్లపై దాడి
చేస్తాడని ఊహించి మరింత బిగ ుకుంది. తుమ్మెద రాకతో వికసించాలని,
మధురిమల్ని పంచాలని పద్మం ుుడుచుకుంది. అంగాంగాల సౌందర్యాన్ని
గుండెల్లో ఇముడ్చుకుంది. దాం ో వక్షోజాలు బరువెక్కి మరింత
ఎగసి పడుతున్నాయి.

మోహన్ అన్నం తిని పది ి ుుష్టాలైంది. ఇంకా లోపలికి
రాడేం! ఎదురుతెన్నులు చూడ ాగింది పద్మ. నిముషాలు దీర్ఘ
సాగాయి. అరగంటైంది. మోప ్ ఏం చేస్తున్నాడబ్బా? అంత
రంగం ఆత్రంగా తొంగి చూసిం ి. పేపర్ చదువుతు
న్నాడు. విసుక్కుంది పద్మ. అ ్, ఆ పాడు పేపర్లో
ఏముంది? పొద్దున్న చదివిందే ా! ఔన్లే మోహన్
పేపర్ చదివేది వార్తలకోసం అ ాతేకదా! లోపల
'కుంపట్ని బాగా రాజుకోనీ' అ బెడ్రూంలోకి రావ
టాన్ని ఇంకొంచెం వాయిదా వే ంటానికే ఆ పేపరు



## అమీషా... తమాషా!

**అమీషా అందం ఓ తమాషా! అది కలుగజేస్తుంది ప్రేక్షకుల హృదయాల్లో ఎప్పుడ నిషా. అవకాశాలు ఆమెకి ఎన్నో ఈ ఫీల్డులో. ఆశం ఇంకెన్నో యువత గుండెల్లో.**

**గీతా శ్రీనివాస్**

పట్టుకున్నాడు. పోనీలే, ఆతని ుహమూ చల్లారాలి
కదా! అతగాడి బింకమూ సడ ాలి కదా! సర్ది
చెప్పుకుంది పద్మ.

ఇలా సర్దిచెప్పుకుని సర్ది చె ుకుని, ఎదురు
చూచి ఎదురు చూచి పద్మ మ సూ తనువూ
అలిసిపోయాయి. ఆశలో నిర లో ఊగి ఊగి
పద్మ కళ్ళు మూతలు పడ్డాయి అలిసి ఆదమర
చిన పద్మ అంతరంగం ఆలోచి చసాగింది. "ఔను
నేను నాది నువ్వూ నీది నీ వాళ్ళు నా వాళ్ళూ అన్న
ఇరుకు సందుల్లో ప్రేమ పయ ంచ
లేదు. అహంకారాన్ని పరిర
క్షించుకోవాలంటే
ప్రేమను పరిత్యజించా
ల్సిందే. ప్రేమను పొందా
లంటే అహాన్ని వదులుకో
వాల్సిందే. నిజం కదూ!




సర్వసమర్పణ వల్లే ప్రేమ ఉదయిస్తుంది. అరమరికలు లేని ప్రేమను ఇచ్చినప్పుడే వినిర్మల ప్రేమను పొందే హక్కు దక్కుతుంది. ఆత్మార్పణలోనే ఆనందముంది. ప్రేమ కోరేది ఆత్మార్పణనే ఆత్మాతిశయాన్ని కాదు. పుట్టింటి అనురాగాలు అహంకారాలుగా మారి మెట్టినింటి అనుబంధాలకు ఆటంకం కాకూడదు. అహంకారపు తొడుగుల్ని విప్పి ప్రియుని కౌగిట్లో పరవశించాలేకానీ, నేను నాది అన్న ముసుగుల్లో మగ్గకూడదు. నేను, నువ్వు అన్న భేదాలు అంతరించిపోవాలి. ప్రేమ పరిష్వంగనంలో ఇరువురి అహంకారాలు ఆవిరైపోతేనే ప్రేమ లత చిగురిస్తుంది. ఆనందసుమాల్ని అందిస్తుంది" ఇలా పద్మలోని సంస్కారం, విజ్ఞత, ప్రేమైక హృదయం పలవరించసాగింది. పద్మదేహం నిద్రలోకి జారినా, అంతరంగం సచేతనమై ప్రేమార్పణకు సర్వసన్నద్ధమైంది.

ఇంతలో మోహనరాగం మురళీగానం, పద్మ పెదాలపై నునువెచ్చని స్పర్శ, తొలివేకువ తియ్యని ముద్ర. వక్షోజభారాన్ని అణచివేసే ముద్దుల మాటల పరామర్శ. పలవరింతల్లో పులకరింతలు, పులకరింతల్లో పలవరింతలు. పద్మ తనువులో తానేదో దాచినట్టు, ఆ దాచినదేదో ఇప్పుడు దొరకనట్లు మోహన్ పద్మ శరీరంలోని అణువణువునూ తడుముతున్నాడు. ఆమె శరీరాన్ని వీణగా చేసి సరిగమలు పలికిస్తున్నాడు. రసరాగ రంజితమైన పల్లవిని పాడుతున్నాడు.

ఇంతలో చివాల్న కళ్ళు తెరిచింది పద్మ. పద్మ కళ్ళలోని తృష్ణ అనంతానందపు వలువల్ని చుట్టుకుని, చిరుకోపపు అరుణిమను అలంకరించుకుంది. "అమ్మ దొంగా, నువ్వింకా నిద్రపోలేదా?" అన్నాడు మోహన్ చేయని తప్పును ఒప్పుకొన్న దోషిలా.

"దొంగను నేనా, నువ్వా, దొంగ ముద్దుల కృష్ణయ్యా!" చెప్పమంటూన్న పద్మ బాహువులు దొంగను పట్టేయాలని కట్టేయాలని మోహన్ చుట్టూ బిగుసుకున్నాయి మోహనరాగంలో.

ఇప్పటిదాకా కిటికీగుండా లోపలి ప్రేమ నాటకాన్ని పర్యవేక్షించిన చందమామ "ఇద్దరూ దొంగలే, ప్రేమ సామ్రాజ్యంలోకి చొచ్చుకుపోతున్న చొరబాటు దార్లే" అన్నట్టు, "వీళ్ళు ఒకరినుండి ఒకరు ఏవేవో దోచుకుంటుంటే, ఆ దోపిడీకి సాక్ష్యంగా నేనెందుకు నిలవాలి" అన్నట్టు మబ్బుల చాటున నక్కి కూర్చుంది. ప్రేమ ముందు అహం ఓడక తప్పదన్న సందేశాన్ని విశ్వమంతా చాటడానికా అన్నట్టు ఉవ్వెత్తున లేచిన వాయువీచికలు బెడ్‌రూం కిటికీ రెక్కల్ని మూసి ప్రపంచంలోకి పరుగుతీసాయి. గదిలో మంద్రంగా సాగిన 'మోహనరాగం' తీవ్రస్థాయికి చేరింది. ☆